క్లుప్తంగా

ఘనంగా మండలమ్మతల్లి వార్షికోత్సవం



అమ్మవారి పూజల్లో పాల్గొన్న భక్తులు

సరుబుజ్జిలి: పురుషోత్తపురం గ్రామంలోని మండలమ్మతల్లి వార్షికోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. వేదపండితులు ఆరవెల్లి భాష్కరశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమ పూజలు, సహస్ర నామార్చనలు, హోమాలు చేశారు. మహిళలు భారీగా ఎత్తున పాల్గొని అమ్మవారికి ఘటాలతో ముర్రాటలు సమర్పించారు.

క్యాన్సర్ బాధితుడికి ఆర్థికసాయం



ప్రకాష్‌కు ఆర్థిక సహాయం అందజేస్తున్న ప్రిన్సిపాల్ క్రిస్టిజాన్, విద్యార్థులు

పాతపట్నం: మండలంలోని బైదలాపురం సమీపంలోని రెంగూడ చెందిన సవర ప్రకాష్ క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. పాతపట్నం సెయింటాన్స్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ప్రిన్సిపాల్ క్రిస్టిజాన్ సమక్షంలో ప్రకాష్‌కు రూ.20 వేల ఆర్థికసహాయాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మందుల కోసం, పౌష్టికాహారం కోసం ఆర్థిక సహాయం అందించామన్నారు. ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం లోపిస్తే చర్యలు



చల్లవానిపేటలో సిబ్బందితో మాట్లాడుతున్న డీపీఓ రవికుమార్

జలుమూరు: గ్రామాల్లో అంటు రోగాలు ప్రబలడానికి పారిశుద్ధ్యమే కారణమని, పారిశుద్ధ్యం లోపించకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి జి.రవికుమార్ అన్నారు. జలుమూరు, చల్లవానిపేట సచివాలయాలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బందితో మాట్లాడారు. రోడ్లుపై చెత్త, వ్యర్థాలు ఉండడంపై పంచాయతీ విస్తరణ అధికారి ఉమామహేశ్వరరావుపై అసహనం వ్యక్తం చేశారు. మీ ఇల్లు అయితే ఇలాగే ఉంచుకుంటారా అని ప్రశ్నించారు. వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత



పీడీఎస్ బియ్యంతో పట్టుబడిన ఆటోను చూపిస్తున్న విజిలెన్స్ అధికారులు

ఆమదాలవలస: ఆమదాలవలస నుంచి నరసన్నపేటకు ఆటోలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని (పీడీఎస్) శ్రీకాకుళం మండలం అలికాం వద్ద గురువారం పట్టుకున్నట్లు విజిలెన్స్ ఎస్‌ఐ బి.రామారావు తెలిపారు. విజిలెన్స్, రెవెన్యూ అధికారులు ఉమ్మడిగా నిర్వహిస్తున్న తనిఖీల్లో ఆమదాలవలసకు చెందిన పొట్నూరు అనంతరావు పట్టుపడినట్లు అధికారులు పేర్కొన్నారు. రూ.40 వేల విలువ చేసే 20 బస్తాల బియ్యాన్ని పట్టుకున్నట్లు చెప్పారు. ఆటోను సీజ్ చేసి, రైస్ యజమాని, ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు చేశామన్నారు. తనిఖీల్లో సీఎస్ డీటీ షరీఫ్, విజిలెన్స్ హెచ్‌సీ కె.అప్పన్న, పీసీ శేషగిరిరావు తదితరులు ఉన్నారు.

రేపటి ఫౌండేషన్ ఔదార్యం



బాధితుడికి తీసుకువెళ్లేందుకు వచ్చిన అంబులెన్స్

ఎల్.ఎన్.పేట: మండలంలోని శ్యామలాపురం వంశధార పునరావాస కాలనీకి చెందిన బురక సంజీవరావు గతరోజుల క్రితం వెన్నెముక సంబంధిత శస్త్ర చికిత్స చేయించుకున్నాడు. గురువారం వైద్య పరీక్షలు కోసం రావాలని చెప్పడంతో కూర్చోలేని, నిల్చోలేని పరిస్థితిలో ఉన్నాడు. సంజీవరావుకు ఆర్థిక పరిస్థితి సహకరించక ఇబ్బంది పడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ వలంటీరు బాణాల దాలిరాజు అండగా నిలిచాడు. రేపటి (ఆర్పీ) ఫౌండేషన్ సభ్యులకు విషయం వివరించాడు. వారు వెంటనే స్పందించి సిక్కోలు స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా అంబులెన్స్ ఏర్పాటు చేశారు. శ్రీకాకుళం తీసుకుని వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం అదే అంబులెన్స్‌లో తిరిగి ఇంటికి చేర్చారు. బాధిత కుటుంబ సభ్యులతోపాటు వంశధార నిర్వాసితులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.



ఆమదాలవలస రూరల్: ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం, కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్



పోలాకి: మబగాంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో వైద్యులకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



కొత్తూరు: కొత్తూరు సీహెచ్‌సీలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

ఇంటి వద్దకే వైద్యం



నరసన్నపేట: ఉుకలాంలో వైద్య సేవలు అందిస్తున్న ఉర్లాం పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బంది

సామాన్యుల ఆరోగ్యవరప్రదాయని ఫ్యామిలీ డాక్టర్ పథకం అమల్లోకి వచ్చింది. పల్నాడు జిల్లా, చిలకలూరిపేట మండలం, లింగంగుట్ల గ్రామం వేదికగా సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గురువారం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాన్ని ఆమదాలవలస, నరసన్నపేట, పాతపట్నం నియోజకవర్గాల్లో స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి, ప్రజాప్రతినిధులు, అధికారుల సమక్షంలో ఆరంభమైంది. ఈ మేరకు ప్రతి ఇంటికీ వైద్య సేవలు అందనున్నాయి. దీర్ఘకాల వ్యాధులు, మంచానపడిన రోగులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్న హర్షం సర్వత్రా వ్యక్తమవుతోంది. పలు పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలకు మంజూరైన అంబులెన్స్‌లను ప్రారంభించారు.

–సాక్షి నెట్‌వర్క్



పొందూరు: కృష్ణాపురంలో 104 వాహనాన్ని ప్రారంభిస్తున్న ప్రజాతినిధులు, అధికారులు



కొత్తూరు: మెట్టూరుకు మంజూరైన 104 వాహనాన్ని కొత్తూరు సీహెచ్‌సీ వద్ద డ్రైవింగ్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి



సారవకోట: కిడిమిలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నవైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు



పోలాకి: గుప్పెడుపేట పీహెచ్‌సీకి కేటాయించిన 104 వాహనాన్ని ప్రారంభిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, వైద్య సిబ్బంది



బూర్జ: అప్పలపేటలో రోగులకు తనిఖీలు నిర్వహిస్తున్న గుత్తావల్లి, బూర్జ పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బంది



జలుమూరు: రావిపాడులో మాట్లాడుతున్న జలుమూరు పీహెచ్‌సీ వైద్యుడు చల్ల వంశీకృష్ణ

గడపగడపకూ సంక్షేమ పథకాలు

- ప్రజాసంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్పీకర్ తమ్మినేని సీతారాం



వెంకయ్యపేటలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస: ప్రతీ ఇంటికి పథకాలు చేరవేస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సర్కారుకే దక్కిందని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. ఆమదాలవలస మున్సిపాలిటీ 22వ వార్డు వెంకయ్యపేట గ్రామంలో గురువారం సాయంత్రం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ద్వారా వారికి అందించిన పథకాలు, వాటి వివరాలు చదివి లబ్ధిదారులకు వినిపించారు. సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సత్వరమే పరిష్కరిస్తానన్నారు. ప్రజా సంక్షేమమే సీఎం జగన్మోహన్‌రెడ్డి ధ్యేయమన్నారు. ప్రతీ ఒక్కరూ రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతుగా నిలవాలని కోరారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, పార్టీ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్, పార్టీ మున్సిపల్ సచివాలయాల కో ఆర్డినేటర్ ఎ.ఉమామహేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు పి.శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్లు బొడ్డేపల్లి ఏకాశమ్మ, జె.కె.వెంకటేశ్వరరావు, దుంపల చిరంజీవిరావు, మున్సిపల్ కమిషనర్ రవి సుధాకర్, ఏఈలు కె.అప్పలనాయుడు, శృజన, పార్టీ నాయకులు బొడ్డేపల్లి రాజు, ఎస్.రామారావు, చిన్నారావు, బి.వి.రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్ష కేంద్రాల పరిశీలన

నరసన్నపేట: పదో తరగతి పరీక్షలు మండలంలో సజావుగా జరుగుతున్నాయని, ఏ సెంటర్‌లో కూడా చిన్న సమస్య తలెత్తకూడదని తహసీల్దార్ ఎ.సింహాచలం అన్నారు. స్థానిక రవీంద్రభారతి, నారాయణ, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి పరీక్షల తీరును గురువారం పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. సిబ్బంది సమన్వయంతో వ్యవహరించి పరీక్షలు విజయవంతంగా పూర్తిచేయడానికి కృషి చేయాలని సూచించారు.

13 రెవెన్యూ గ్రామాల్లో సర్వేపూర్తి



దబ్బపాడులో సర్వే చేస్తున్న సిబ్బంది

ఎల్.ఎన్.పేట: మండలంలోని 13 రెవెన్యూ గ్రామాల్లో సమగ్ర భూ రీసర్వే పూర్తిచేశామని తహసీల్దారు బి.ఎస్.ఎస్.సత్యనారాయణ అన్నారు. మండలంలోని దబ్బపాడు గ్రామంలో సమగ్ర భూ రీసర్వేను గురువారం పరిశీలించారు. మండలంలో 47 రెవెన్యూ గ్రామాలు ఉండగా.. ఇప్పటికే 13 గ్రామాల్లో సర్వే పూర్తి కాగా 11 రెవెన్యూ గ్రామాలకు చెందిన రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు (భూమి హక్కు పత్రాలు) పంపిణీ చేశామన్నారు. రెండు రెవెన్యూ గ్రామాలకు చెందిన భూమి హక్కు పత్రాలు త్వరలో పంపిణీ చేస్తామని తెలిపారు. మరో 11 రెవెన్యూ గ్రామాల్లో డ్రోన్ సర్వే పూర్తిచేయాల్సి ఉందన్నారు. వారం రోజుల్లో డ్రోన్ సర్వే పూర్తి చేస్తామన్నారు. రైతుల సహకారంతో సర్వే వేగవంతం చేస్తున్నామన్నారు. గ్రామాలకు వచ్చే సర్వే సిబ్బందికి రైతులు సహకరించాలన్నారు. మండల సర్వేయర్ రెడ్డి గవరయ్య, వీఆర్వోలు, గ్రామ సచివాలయ సర్వేయర్లు పాల్గొన్నారు.

నేటి నుంచి
జగనన్నే మా భవిష్యత్



సరుబుజ్జిలి: పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



బూర్జ: తోటవాడలో కిట్లు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కొత్తూరు: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

- సంక్షేమ పథకాలు ఇంటింటికీ తీసుకువెళ్లాలి
- ఎమ్మెల్యే రెడ్డి శాంతి, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు

కొత్తూరు: సీఎం జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి వివరించాలని ఎమ్మెల్యే రెడ్డి శాంతి పిలుపునిచ్చారు. కొత్తూరు మండలంలోని కొత్తూరు, నివగాం, మాతల, మాకవరం, గూనభద్ర, పారాపురం, మెట్టూరు గ్రామాల్లో మండలంలోని 27 గ్రామ సచివాలయాల పరిధిలోని గృహసారథులు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, వలంటీర్‌లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ కార్యకర్తలతో గురువారం సమావేశం నిర్వహించారు. మా నమ్మకం నువ్వే జగనన్న, జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్లను ఇంటింటికీ వెళ్లి అతికించాలన్నారు. ఈ నెల 7 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న మా నమ్మకం నువ్వే జగనన్న వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. పార్టీ మండల కన్వీనర్ సారిపల్లి ప్రసాద్, జెడ్పీటీసీ కామక భాగ్యవతి, పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సరుబుజ్జిలి: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ప్రత్యేకాహ్వానితుడు కిల్లి వెంకటగోపాల సత్యనారాయణ తెలిపారు. మండల కేంద్రంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు నేరుగా ప్రజలతో మమేకం కావాలన్నారు. పార్టీ మండల కన్వీనర్ జివర మల్లేశ్వరరావు, సచివాలయం కో ఆర్డినేటర్ అత్తులూరి రవికాంత్ (బిట్టు), కొత్తకోట పీఏసీఎస్ చైర్మన్ కొవిలాపు చంద్రశేఖర్, మహిళా కన్వీనర్ బొడ్డేపల్లి చామంతి తదితరులు పాల్గొన్నారు.

బూర్జ: జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాల కిట్లును మండలంలోని తోడవాడ, కొరగాం, ఉప్పినివలస, అన్నంపేట, ఏపీపేట, మామిడివలస, పెద్దపేట సచివాలయాల్లో వలటీర్లులు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లకు గురువారం అందజేశారు. జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు ఖండాపు గోవిందరావు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు కర్నేన నాగేశ్వరరావు, పీఏసీఎస్ చైర్మన్ బగాది నారాయణమూర్తి, సచివాలయ మండల కన్వీనర్ గుమ్మడి రాంబాబు, డీసీఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పొందూరు: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, ఎంపీపీ కిల్లి ఉషారాణి, జెడ్పీటీసీ లోలుగు కాంతారావు కోరారు. కృష్ణాపురం గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి తేడాలను ప్రజలకు తెలియజేయాలని కోరారు. పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, ఏఎంసీ చైర్మన్ బాడాన సునీల్‌కుమార్, నాయకులు గారరమణ తదితరులు పాల్గొన్నారు.

పోలాకి: ప్రభుత్వం చేసిన మేలు చెప్పేందుకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని మండల పరిషత్ సలహాదారు ముద్దాడ బైరాగినాయుడు సూచించారు. చీడివలసలో సర్పంచ్ ముద్దాడ రాము అధ్యక్షతన గృహ సారథులకు కిట్లు పంపిణీ చేశారు.

ఆమదాలవలస రూరల్: మా భవిష్యత్ నువ్వే జగన్.. మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ బెండి గోవిందరావు కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో మా నమ్మకం నువ్వే జగన్ పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు, మండల సచివాలయాల కన్వీనర్ బొడ్డేపల్లి నిరంజన్, మొండేటి కూర్మారావు తదితరులు పాల్గొన్నారు.



పొందూరు: మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



పోలాకి: చీడివలసలో కిట్లు పంపిణీ చేస్తున్న బైరాగినాయుడు



ఆమదాలవలస రూరల్: పోస్టర్‌ను విడుదల చేస్తున్న పార్టీ నాయకులు

సంక్షిప్తంగా..

పాడి పెంపకంతో అదనపు ఆదాయం

పోలాకి: వ్యవసాయం చేస్తున్న యువ రైతులు పాడి పెంపకంపై కూడా దృష్టి సారించాలని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు. పశుసంవర్థక శాఖ, రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో మబగాంలో గురువారం నిర్వహించిన లేగదూడల ప్రదర్శనలో పాల్గొన్నారు. పూర్వం వ్యవసాయదారునికి పాడి, పెరటికోళ్ల పెంపకం అదనపు ఆదాయాన్ని తెచ్చిపెట్టేవని గుర్తుచేశారు. పాలు, పాల ఉత్పత్తులకు ఉన్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం కూడా అమూల్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుందన్నారు. రైతులకు ఎక్కువ పాల రేట్లు వచ్చేలా చర్యలు తీసుకుందన్నారు.

స్థల పరిశీలన

కొత్తూరు: మెట్టూరులో పీహెచ్‌సీ నిర్మాణానికి రెవెన్యూ అధికారులు కేటాయించిన స్థలాన్ని ఎమ్మెల్యే రెడ్డి శాంతి గురువారం పరిశీలించారు. స్థలం విస్తీర్ణం, హద్దులు వంటి వివరాలను తహసీల్దార్ పి.బాల వివరించారు. ఇప్పటికే పీహెచ్‌సీ నిర్మాణానికి రూ.2 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తుచేశారు. పీహెచ్‌సీ నిర్మాణ పనులు చేసేందుకు టెండర్లు త్వరలో పిలవనున్నామన్నారు. టెండర్‌లు ఖరారైన వెంటనే పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. కురిగాం పీహెచ్‌సీ ప్రధాన వైద్యాధికారి శ్రీలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు చింతాడ సూర్యనారాయణ, బూర్లె శ్రీనివాసరావు, వై.ధర్మారావు, నాగేంద్ర, మటం పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

జనావాసాల్లోకి చుక్కల జింక

హిరమండలం: మండల కేంద్రంలోని చిన్నకొరాడ వీధి సమీపంలోకి చుక్కల జింక గురువారం వచ్చింది. స్థానికులను గమనించిన జింక ఓ ఇంట్లో చొరబడింది. అటవీశాఖ అధికారులకు యువకులు సమాచారం అందించారు. ఇంట్లో ఉన్న జింకను పట్టుకుని సమీపంలోని అడవిలోకి విడిచిపెట్టినట్లు అటవీశాఖ సిబ్బంది తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

పాతపట్నం: మండలంలోని కాపుగోపాలపురం గ్రామంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై సెంచూరియన్ యూనివర్సిటీ అగ్రికల్చర్ సీనియర్ విద్యార్థులు గురువారం అవగాహన కల్పించారు. పంటల్లో ఎరువులు వాడకం తగ్గించాలని, పెడ, గత్తం, చెరువు మట్టి వంటివి సాగుకు ఉపయోగించడం వల్ల పంటలకు అధిక దిగుబడితో పాటు ఆరోగ్యంగా ఉండవచ్చునన్నారు. సమగ్ర సస్యరక్షణలో మెలకులవలను తెలియజేశారు. గ్రామ రైతులు రామారావు, శేఖర్, రమణ పాల్గొన్నారు.

ఆన్‌లైన్ బెట్టింగ్‌లపై నిఘా పెట్టాలి

నరసన్నపేట: మండల కేంద్రం నరసన్నపేటతో పాటు జిల్లాలోని పలు ప్రధాన పట్టణాల్లో ఆన్‌లైన్ బెట్టింగులు అధికంగా జరుగుతున్నాయని, పోలీసు యంత్రాంగం నిఘా పెంచి వాటిని అరికట్టాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి యుగంధర్ విజ్ఞప్తి చేశారు. గురువారం నరసన్నపేటలో విలేకర్లతో మాట్లాడారు. ఐపీఎల్ బెట్టింగ్‌లు అధికంగా జరుగుతున్నాయని, యువతను, విద్యార్థులను లక్ష్యంగా పెట్టుకుని వారికి బెట్టింగ్‌ల్లోకి దించుతున్నారని తెలిపారు. ఆన్‌లైన్ నిర్వాహకులను అరెస్టు చేయాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విత్తనాలు, ఎరువులు పంపిణీ చేయాలి

నరసన్నపేట: రానున్న ఖరీఫ్‌కు అవసరమైన విత్తనాలు, ఎరువులు పంపిణీ చేయాలని వ్యవసాయాధికారి కె.సునీతకు రైతులు విజ్ఞప్తి చేశారు. మడపాం గ్రామంలో గురువారం వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఏయే ఎరువులు, విత్తనాలు కావాలనేది ముందుగా తెలియచేసి డబ్బులు చెల్లించాలని రైతులకు సూచించారు. సాగు నీటి సమస్యలు కూడా పరిష్కరించాలని రైతులు కోరారు. రసాయన ఎరువులు వాడకం తగ్గించాలని, సేంద్రియ ఎరువులను వినియోగించాలని రైతులకు సూచించారు. సర్పంచ్ ఎరుకోడు, వీఆర్వో సూర్యనారాయణ పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

సరుబుజ్జిలి: పంచాయతీల్లోని సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి పి.రవికుమార్ తెలిపారు. మండలంలోని చినకాగితాపల్లి పంచాయతీని గురువారం సందర్శించారు. గ్రామంలోని చెత్తనుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. పంచాయతీల నిధులు క్రమపద్ధతిలో ఖర్చుచేసి ప్రజలకు తగు మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ఎంపీడీఓ పీపీ మురళీమోహన్‌కుమార్, ఈఓపీఆర్డీ ఆనందబాబు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రన్ని ప్రారంభిస్తున్న వైద్యురాలు అలేఖ్య

మెళియాపుట్టి: మండల కేంద్రానికి వస్తున్న ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షణీయమని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు అలేఖ్య అన్నారు. ఆటో యూనియన్ (టెక్కలి లైన్) సభ్యులు ఆస్పత్రి కూడలిలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ప్రజల సౌకర్యార్థం మానవతా దృక్పథంతో ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం సంతోషకరమన్నారు. ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

బైదాలాపురం బ్రిడ్జికి రూ.కోటి మంజూరు

సారవకోట: మండలంలోని బైదలాపురం గ్రామానికి సమీపంలో వంశధార ఎడమ కాలువపై వంతెన నిర్మించేందుకు రూ.కోటి మంజూరైనట్లు నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ తెలిపారు. 2020లో ఈ వంతెనపై భారీ గ్రానైట్ లారీలు వెళ్లడంతో కూలిపోయింది. పునర్ నిర్మాణానికి పలు సాంకేతిక సమస్యలు ఉత్పన్నం కావడంతో ప్రభుత్వం ప్రస్తుతం నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ నెల 12న వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.

పార్టీ బలోపేతానికి కృషి

సరుబుజ్జిలి: వైఎస్సార్‌సీపీ బలోపేతానికి మరింత కృషిచేస్తానని మండల సచివాలయాల కోఆర్డినేటర్ అత్తులూరి రవికాంత్ తెలిపారు. కో ఆర్డినేటర్‌గా నియామించిన సందర్భంగా సింధువాడ సచివాలయంలో పార్టీ నేతలు సిరిపల్లి శ్రీనివాసరావు, బెండి శ్యామలరావు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సత్కరించారు. మీసాల మురళి, జనపాల పాపన్న, ఊటపల్లి రామకృష్ణ పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి విజయోత్సవ ర్యాలీ

ఆమదాలవలస: పట్టణంలో ఆంజనేయ విజయోత్సవ ర్యాలీని విశ్వహిందూ పరిషత్ బజరంగదళ్ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. బజరంగదళ్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ మాట్లాడుతూ లంకలో సీతమ్మ తల్లిని చేరిన శుభ గడియలను పురస్కరించుకుని పట్టణంలోని ఆలయాల్లో పూజలు నిర్వహించామన్నారు. పట్టణ ప్రధాన రహదారిలో కృష్ణాపురం వరకు ర్యాలీ నిర్వహించారు. పరిషత్ ఆమదాలవలస అధ్యక్షుడు బగాది భాస్కరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.